జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్


నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 174 | గురువారం | 20 నవంబర్– 2025 | పేజీలు : 4 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



## పుట్టపర్తిలో ప్రధాని..

## సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల

(సందేశం టైమ్స్): పుట్టపర్తిలోని ప్రశాంత నిలయంలో సత్యసాయి శత జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రశాంత నిలయానికి చేరుకుని సాయి కుల్వంత్ హాల్‌లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు సచిన్ టెండూల్కర్, ఐశ్వర్యా రాయ్ బచ్చన్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ సత్య సాయి బాబా జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ఆవిష్కరించారు.

మిగతాది 2లో

## అది నాకు గోల్డెన్ మూమెంట్: సచిన్

(సందేశం టైమ్స్): పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హాజరై మాట్లాడారు. సత్యసాయి బాబాతో తనకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి తనకి ఓ పుస్తకం పంపారని..

2 లో



# ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి...

## బాబాతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం చంద్రబాబు

పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు

హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఈ భూమిపై మనం చూసిన దైవ స్వరూపం బాబా అని కొనియాడిన విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో బాబా సేవలను గుర్తు చేసుకున్న చంద్రబాబు

(సందేశం టైమ్స్): ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. ప్రేమ, సేవ, శాంతి, పరిష్కారానికి బాబా నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. పుట్టపర్తిలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబా సేవలను స్మరించుకుంటూ ప్రధాని రూ.100 విలువైన స్మారక నాణేన్ని, ప్రధాని మోదీతో కలిసి సీఎం చంద్రబాబు స్మారక తపాలా బిళ్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఆయన శత జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టమని అన్నారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్" అనేది సత్యసాయి చూపిన మార్గమని, విశ్వశాంతి, సకల జనుల సంతోషం అనే ఉన్నత భావనతో ఆయన జీవించారని గుర్తుచేశారు. "మానవ సేవే మాధవ సేవ" అని కేవలం బోధించడమే కాకుండా, దాన్ని ఆచరించి ఫలితాలు చూపించిన మహనీయుడు బాబా అని పేర్కొన్నారు. ప్రేమ ఒక్కటే మతమని, హృదయం ఒక్కటే భాష అని,

మిగతాది 2లో

## 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే లక్ష్యం: మంత్రి నాదెండ్ల



(సందేశం టైమ్స్): జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

2 లో

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం




(సందేశం టైమ్స్): వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో

మిగతాది 2లో

# అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు...

## రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అయిన నిధులు



అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల

రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు కేటాయింపు

ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ చేసిన ప్రభుత్వం

2 లో

## ఏపీకి పెట్టుబడుల వెల్లువెత్తిస్తున్న 42 ఏళ్ల స్టాన్ ఫోర్డ్ పట్టభద్రుడు అంటూ రాయిటర్స్ కథనం... నారా లోకేశ్ స్పందన

*ఏపీ వృద్ధి ప్రస్థానంపై రాయిటర్స్ కథనం కథనంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్ 16 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడి పారదర్శక పాలన, సంస్కరణలే ఇందుకు కారణమన్న లోకేశ్*

2 లో



## ఆనంద్ మహీంద్రా ట్వీట్‌కు చంద్రబాబు రీట్వీట్.!



(సందేశం టైమ్స్): ఆనంద్ మహీంద్రా చేసిన ట్వీట్‌పై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తనను ప్రశంసించిన మహీంద్రాకు ధన్యవాదాలు తెలుపుతూ రీట్వీట్ చేశారు. దేశం ఇప్పుడు కీలకమైన మార్పుల దశలోకి అడుగుపెడుతోందని, ఈ మార్పులో పాలసీ రూపకల్పన అత్యంత ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. వ్యాపారవేత్తలు, ఔత్సాహికులకు కొత్త అవకాశాలు సృష్టించేందుకు ప్రభుత్వం దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## మావోయిస్టులకు రిమాండ్ విధించిన కోర్టు..



(సందేశం టైమ్స్): ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాల్లో అరెస్టయిన 50 మంది మావోయిస్టులను పోలీసులు బుధవారం కోర్టులో హాజరుపర్చారు.

2 లో

మొదటి పేజీ తరువాయి

# పుట్టపర్తిలో ప్రధాని..

## సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల

అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు సత్య సాయితో తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. మానవ సేవే మాధవ సేవ అని సత్యసాయి విశ్వసించారని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు ఈ కార్యక్రమం తర్వాత ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబత్తూరుకు వెళతారు (%ాఝుజూఖతీప్త్రఱ వజవత్రూవీ వీశీఎఱ%). అక్కడ ఆయన దక్షిణ భారత సహజ వ్యవసాయ శిఖరాగ్ర సమావేశం-2025ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో, దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,000 కోట్లకు పైగా విలువైన పీఎం-కిసాన్ 21వ విడతను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. అనంతరం ఆ కార్యక్రమంలో ప్రధాని ప్రసంగిస్తారు.

# అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు...

ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,200 కోట్లు జమ అయ్యాయి.కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో పర్యటించిన సీఎం చంద్రబాబు, తొలుత 'మన గ్రోమోర్' ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్థానిక రైతులతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ నుంచి నిధులను విడుదల చేశారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అయినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో, ఈ పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా అయిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

# ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి...

## బాబాతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం చంద్రబాబు

మానవత్వమే కులమని చాటిచెప్పారని, ఆయన బోధనలతో నాస్తికులను సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలను తన మనో దర్శనంతో ప్రభావితం చేశారని అన్నారు.బాబాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, భక్తులను ఆయన ఎంతో ప్రేమగా 'బంగారూ' అని పిలిచే పిలుపు ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ కార్యక్రమాలపై బాబా పలుమార్లు తనతో చర్చించారని నాటి స్మృతులను నెమరువేసుకున్నారు. విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించిన ఘనత సత్యసాయిదని అన్నారు. నేడు 102 సత్యసాయి విద్యాలయాల ద్వారా సుమారు 60,000 మంది విద్యార్థులు ఉత్తమ విద్యను పొందుతున్నారని వివరించారు.అదేవిధంగా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, జనరల్ ఆసుపత్రులు, మొబైల్ క్లినిక్‌ల ద్వారా ప్రతిరోజూ వేలాది మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టైనా ప్రాజెక్టును పూర్తి చేయాలని బాబా సంకల్పించారని చంద్రబాబు ఓ ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేశారు. ఈ విషయం తెలిసిన భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోట్లాది రూపాయల విరాళాలు ఇచ్చారని, దీంతో రూ.550 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లోని 1600 గ్రామాలకు, 30 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు అందిందని వివరించారు.

# అది నాకు గోల్డెన్ మూమెంట్: సచిన్

అదే జీవితంలో గోల్డెన్ మూమెంట్ అని చెప్పుకొచ్చారు.లను జడ్జ్ చేయొద్దు.. వారిని అర్థం చేసుకోవాలి అని సత్యాసాయి నాకు చెప్పారు. దీని వల్ల చాలా సమస్యలు మన దరికి రావని సూచించారు. 2011 ప్రపంచ కప్‌లో నేను ఆడుతున్నప్పుడు నా మది నిండా ఎన్నో భావోద్వేగాలు ఉండేవి. ఎందుకంటే అదే నా చివరి వరల్డ్ కప్. అప్పుడు నేను బెంగళూరులో ఉన్నా. ఆ సమయంలో బాబా పంపిన ఓ పుస్తకం నా దగ్గరికి వచ్చింది. ఆ వెంటనే నా ముఖంలో తెలియని ఆనందం. నా జీవితంలో అదే నాకు గోల్డెన్ మూమెంట్ అనిపించింది' అని సచిన్ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. అదే నాకు ధైర్యాన్నిచ్చింది..

'బాబా పంపిన పుస్తకం నాకు ధైర్యాన్ని ఇచ్చింది. ప్రాక్టీస్ నుంచి మ్యాచ్‌లు ఆడే వరకు.. ఆ పుస్తకమే నా తోడుంది. ఆ తర్వాత ఏమైందో అందరికీ తెలిసిందే. ముంబైలో శ్రీలంకపై ఘన విజయం సాధించాం. సుదీర్ఘ నిరీక్షణకు తెరదింపుతూ ప్రపంచ కప్‌ను సగర్వంగా ముద్దాడాం. దేశమంతా ఆనందంలో మునిగిపోయింది. నా ఇన్నేళ్ల క్రికెట్ కెరీర్‌లో అదే గొప్పగా అనిపించింది. దీనికి కారణం బాబా ఆశీస్సులు, గురువుల దీవెనలే. భగవాన్ సత్యసాయి బాబా అనుగ్రహమే దీనికి ముఖ్య కారణం' అని సచిన్ వెల్లడించారు.

# ఏపీకి పెట్టుబడుల వెల్లువెత్తిస్తున్న 42 ఏళ్ల స్టాన్ ఫోర్డ్ పట్టభద్రుడు అంటూ

## రాయిటర్స్ కథనం... నారా లోకేశ్ స్పందన

ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న అభివృద్ధి ప్రస్థానంపై, ముఖ్యంగా తన గురించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ 'రాయిటర్స్' ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం పట్ల రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. కేవలం 16 నెలల వ్యవధిలోనే రాష్ట్రానికి 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షల కోట్లు) భారీ పెట్టుబడులను ఆకర్షించడం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఆయన అన్నారు. వ్యాపార నిర్వహణలో వేగం, పారదర్శకత, సాహసోపేతమైన సంస్కరణల ఎజెండాపై తమ ప్రభుత్వం స్థిరంగా దృష్టి సారించడం వల్లే ఇది సాధ్యమైందని లోకేశ్ వివరించారు. ఈ విజయాల ఫలితంగా సుపరిపాలన, ఆర్థిక పునరుజ్జీవంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రాయిటర్స్ కథనం ఇదే...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కేవలం 16 నెలల వ్యవధిలో ఏకంగా 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలను సాధించి దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసిన 42 ఏళ్ల నారా లోకేశ్, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక శక్తిగా నిలుస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో తమ పార్టీకున్న పలుకుబడిని ఉపయోగించుకుంటూ, అధికారిక జాప్యాన్ని అధిగమించి, బిలియన్ డాలర్ల ప్రాజెక్టులకు సైతం వేగంగా అనుమతులు సాధిస్తున్నారు. ఆయన తండ్రి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం, కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉండటం రాష్ట్రానికి ఎంతో కలిసి వస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యూహం అద్భుతమైన ఫలితాలనిస్తోంది. టెక్ దిగ్గజం గూగుల్, భారతదేశంలోనే తన అతిపెద్ద పెట్టుబడిగా 15 బిలియన్ డాలర్లతో ఏపీలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. అదేవిధంగా, ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ దాదాపు 17 బిలియన్ డాలర్ల పెట్టుబడితో భారీ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు ముందుకొచ్చింది.

# 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

## కొనుగోళ్లే లక్ష్యం: మంత్రి నాదెండ్ల

4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తున్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు.

దీని వల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

కీలక పరిణామం చోటు చేసుకుంది. లిక్కర్ స్కాంలో నిందితుల ఆస్తుల అటాచ్‌మెంట్ ప్రక్రియకు సర్కార్ అంగీకారం తెలిపింది. కీలక నిందితుడైన వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుటుంబ ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ స్కాంలో చెవిరెడ్డి కుటుంబం కమిషన్లు, కిక్ బ్యాక్‌లు తీసుకుని భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ తేల్చింది. సిట్ దర్యాప్తు నివేదిక, విన్నపం మేరకు చెవిరెడ్డి ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతిస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది.చెవిరెడ్డి భాస్కర రెడ్డి, ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, పేరిట ఉన్న ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. కెవీఎస్ ఇన్ ఫ్రా ఎండీగా ఉన్న చెవిరెడ్డి లక్ష్మీకాంతమ్మ అలియాస్ లక్ష్మి పేరిట ఆస్తులతో పాటు.. సీఎంఆర్ ఇన్ ఫ్రా పేరిట చెవిరెడ్డి మరో కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పేరిట ఉన్న ఆస్తులను అటాచ్‌మెంట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం అక్రమాలతో చెవిరెడ్డి కుటుంబం రూ.63. 72 కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టారని దర్యాప్తులో వెల్లడైంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆస్తుల విలువను కేవలం 8 కోట్ల 85 లక్షల 47 వేల 693గా తగ్గించారని సిట్ పేర్కొంది. రూ.54 కోట్ల 87 లక్షల 17 వేల 107 కంటే ఎక్కువ మొత్తాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని సిట్ అధికారులు తేల్చారు. చెవిరెడ్డి కుటుంబం రూ.54.87 కోట్లపైగా మొత్తాన్ని లెక్కల్లో చూపకుండా బ్లాక్ మనీగా మలచినట్లు గుర్తించింది. తిరుపతి జిల్లా చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్, తొట్టంబేడు జాయింట్ రిజిస్ట్రార్ల వద్ద రిజస్ట్రేషన్ చేసినట్లు బయటపడింది.

# తెలంగాణలో జగనన్న పర్యటన.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగాల రమేష్.



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 19నవంబర్: బుధవారం జోగిపేట విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగాల రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బేగంపేట ఎయిర్పోర్ట్ దగ్గర వైఎస్ఆర్సిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికారు. నాంపల్లి కోర్టుకు హాజరవుతారు అనంతరం తిరిగి 12 గంటలకు లోటస్పాండ్ చేరుకొని కార్యకర్తలకు కొద్దిసేపు మాట్లాడతారు జగనన్నకు తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఉన్నది తెలుసు తెలంగాణలో కూడా పార్టీ పెట్టాలని నినాదాలు వినిపించే అవకాశాలు ఉన్నాయని రంగల రమేష్ అన్నారు. కాబట్టి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోటస్పాండ్ చేరుకొని జగనన్న సమావేశంలో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ రంగాల రమేష్, డిజీ మల్లయ్య యాదవ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు రిమాండ్ విధించిన కోర్టు..

అంతకుముందు వైద్య పరీక్షల నిమిత్తం వారిని ప్రభుత్వాసుపత్రులకు తరలించారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచారు. వీరికి కోర్టు రిమాండ్ విధించింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. మరోవైపు అదే సమయంలో ఏలూరు, కాకినాడ, విజయవాడలలో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీని ఆధారంగా ఆయా నగరాల్లోని ఆ ప్రాంతాల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించి.. భారీగా మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో భాగంగా వీరి నుంచి పోలీసులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న మావోయిస్టుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా భద్రతను పర్యవేక్షించే జ్యోతి సైతం ఉన్నట్లు సమాచారం. ఇంకోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని ఈ ప్రధాన నగరాలకు వీరు ఎందుకు వచ్చారు. దీని వెనుక ఏమైనా కారణాలు ఉన్నాయా? ప్రముఖులను ఎవరినైనా టార్గెట్ చేసుకున్నారా? అనే కోణంలో మావోయిస్టులను పోలీసులు విచారిస్తున్నారు.

## ఇందిరా గాంధీ గారి జయంతి వేడుక



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 19: నేడు శివ్వంపేట్ మండలం చిన్న గొట్టిముక్కుల చౌరస్తా వద్ద మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఉక్కు మహిళా ఇందిరమ్మ పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,మాజీ ఎంపీటీసీ నర్సింలు, ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత బండారి గంగాధర్,వెంకట్ రెడ్డి, శివ గౌడ్,మల్లేష్, రవి, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు %చీూఖ×% నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం లో హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 19:రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని డా. B R అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని మూడో అంతస్థులో సెక్రటేరియట్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం రేనోవా హాస్పిటల్స్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన AI Based మెగా కార్డియాక్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపు లో సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ ఆద్వర్వం లో వచ్చిన ఉద్యోగులకు రేనోవా హాస్పిటల్ అద్వర్యం లో వచ్చిన వైద్య సిబ్బంది అత్యాధునిక ఎక్విప్ మెంట్ సాయం తో BP , GRBS , ECG , 2D Echo పరీక్షలను నిర్వహించారు . కార్డియాలజీ , జనరల్ ఫీజిషన్ సేవలను free కన్సల్టేషన్ సేవలను ఉద్యోగులకు అందించారు .ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ..మారుతున్న జీవన శైలిలలో భాగంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు . ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. సచివాలయ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు పెట్టి వైద్య సేవలను , పరీక్షలను ఉచితంగా అందించిన రేనోవా ఆసుపత్రి వైద్య సిబ్బంది ని మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు.

## ట్రాక్టర్ బోల్తా: వ్యవసాయ కూలీ దుర్మరణం, మరొకరికి గాయాలు



సందేశం టైమ్స్ బ్యూరో, అనంతగిరి: సూర్యాపేట జిల్లా, పాలారం తండా గ్రామానికి చెందిన ఓ వ్యవసాయ కూలీ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా, అతని సహచరుడు గాయపడిన విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై అనంతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పాలారం తండాకు చెందిన భూక్యా నాగరాజు (42), తండ్రి పంతులు, వృత్తి వ్యవసాయ కూలీ. గత 15 సంవత్సరాలుగా పాలారం గ్రామానికి చెందిన మట్టపల్లి కోటయ్య గారి వద్ద జీతానికి పనిచేస్తున్నాడు. అందులో భాగంగా, వారి ట్రాక్టర్ డ్రైవింగ్ కూడా చేస్తుంటాడు.

ఘటన వివరాలు

తేదీ 18.11.2025 సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో, నాగరాజు, పాలారం గ్రామానికి చెందిన పోలంపల్లి జీడయ్య (తండ్రి వీరయ్య) ఇరువురూ కలిసి కిష్టాపురం గ్రామ శివారులోని జీడయ్య పొలంలో కోసిన సుమారు 8 బస్తాల వడ్లను ట్రాక్టర్ ట్రాలీలో లోడ్ చేసుకుని తిరిగి పాలారం వస్తున్నారు.తిరిగి వస్తుండగా, మార్గమధ్యలో ట్రాక్టర్ ఇంజన్ యొక్క హెడ్లైట్లు అకస్మాత్తుగా ఆగిపోయాయి. దీంతో నాగరాజు తన సెల్‌ఫోన్ లైట్ వెలుతురు సహాయంతో ట్రాక్టర్‌ను ఒంటి చేత్తో నడుపుకుంటూ వస్తున్నాడు.సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో పాలారం గ్రామ శివారులోని శ్మశాన వాటిక వద్దకు చేరుకోగా, రోడ్డుపై ఆరబోసిన వడ్లు సెల్‌ఫోన్ వెలుతురుకు సరిగా కనబడలేదు. ట్రాక్టర్ ఎడమ చక్రం ఆ ధాన్యంపైకి ఎక్కడంతో ఒక్కసారిగా అదుపుతప్పి కుడి వైపున ఉన్న పారుడు కాలువలోకి బోల్తా పడింది.

వైద్య చికిత్స %ఁ% కేసు నమోదు

ఈ ప్రమాదంలో డ్రైవర్ నాగరాజుకు రెండు చేతులకు, ఛాతీకి తీవ్ర గాయాలయ్యాయి. పక్కనే కూర్చున్న జీడయ్యకు కూడా గాయాలయ్యాయి. వెంటనే వారిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించిన అనంతరం, నాగరాజు మరణించినట్లు ధృవీకరించారు. గాయపడిన జీడయ్య ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనపై మృతుడు నాగరాజు భార్య అయిన భూక్యా దుర్గా బాయి గారి ఫిర్యాదు మేరకు, అనంతగిరి ఎస్సై ఎం. నవీన్ కుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నాణ్యమైన ధాన్యం అమ్మండి, మద్దతు ధర పొందండి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితం - లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్







సూర్యాపేట, సందేశం టైమ్స్ బ్యూరో (19-11-2025): జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి, రైతులు మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**

కలెక్టర్ బుధవారం పెన్ పహాడ్ మండలం పరిధిలోని అనంతారం, నారాయణగూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం యొక్క తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు.

రైతులతో మాట్లాడిన కలెక్టర్, ధాన్యంలో గడ్డి, తాలు, దుమ్ము, మట్టి పెల్లలు వంటివి లేకుండా శుభ్రపరిచి తీసుకురావాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన వెంటనే, కొనుగోలు వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల రైతులకు చెల్లించాల్సిన సొమ్ము వేగవంతంగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక**

అనంతరం, కలెక్టర్ అనంతారం గ్రామంలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు నిమ్మల రేణుక, తాళ్లూరి రమాదేవిల ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే ఇసుకను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అయితే, ఇసుక రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు భరించాలని పేర్కొన్నారు.

లబ్ధిదారులను కలెక్టర్ పలకరిస్తూ.. "ఇంకా ఎన్ని రోజుల్లో ఇల్లు పూర్తవుతుంది? ఎన్ని డబ్బులు అకౌంట్‌లో జమ అయ్యాయి?" అని అడిగారు. దీనికి లబ్ధిదారులు స్పందిస్తూ, రెండు రోజుల క్రితమే స్లాబ్ వేశామని, ఇంకో 40 రోజులలో ఇల్లు పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు రెండు విడతలలో రెండు లక్షల రూపాయలు అకౌంట్‌లో జమ అయినట్లు కలెక్టర్‌కు వివరించారు. గోడలు, స్లాబ్ మన్నికగా ఉండాలంటే ఎక్కువ రోజులు నీరు పట్టి క్యూరింగ్ చేయాలని కలెక్టర్ వారికి సూచించారు.

**విద్యార్థితో సంభాషణ**

అక్కడే ఉన్న విద్యార్థి వంశీని కలెక్టర్ పేరు, చదివే తరగతి గురించి అడిగి తెలుసుకున్నారు. వంశీ ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్నట్లు చెప్పాడు. బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆ విద్యార్థిని ఆశీర్వదించి, నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్ లాల్ నాయక్, ఎంపీడీఓ జానయ్య, ఏఓ అనిల్, హౌసింగ్ ఏఈ నాగరాజు, ఏఈఓ శ్రావణి, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, పీఏసీఎస్ కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కుల ధ్రువపత్రాల జారీ ఆలస్యంపై మన్నే కుల సంఘం వినతిపత్రం




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 19నవంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి: మండల పరిధిలో కుల ధ్రువపత్రాల జారీ ప్రక్రియలో నెలకొన్న ఆలస్యంపై వట్పల్లి మన్నే కుల సంఘం ప్రతినిధులు ఈ రోజు తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

రాబోయే పోటీ పరీక్షలకు హాజరుకానున్న అనేక మంది విద్యార్థులు ఇప్పటికీ తమ కుల ధ్రువపత్రాలు పొందక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని సంఘం నాయకులు ఈ సందర్భంగా వివరించారు.

"విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ధ్రువపత్రాల జారీని త్వరితగతిన పూర్తి చేయాలి" అని వారు కోరారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన తహసీల్దార్ స్పందిస్తూ,

"విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ధ్రువపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేస్తాం" అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మన్నే హరికృష్ణ, మండల అధ్యక్షులు మన్నే సాయికుమార్, ప్రధాన కార్యదర్శి మన్నే శివయ్య, ఉపాధ్యక్షులు మన్నే శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మన్నే కృష్ణయ్య, మన్నే రమేష్, ఖదిరాబాద్ గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు మన్నే ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి మన్నే సుధాకర్, మన్నే పాపయ్య, మండల సంయుక్త కార్యదర్శి మన్నే ఆంజనేయులు, మన్నే నాగరత్నం, ఖదిరాబాద్ గౌరవ సలహాదారు మన్నే మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## మాస శివరాత్రి ఉత్సవాల్లో మల్లికార్జున అప్పాజీ ప్రవచనం ఆకట్టుకున్న భక్తులు



సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 19నవంబర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూరు మండలం బాధలుగామా గ్రామంలోని పంచలింగేశ్వర ఆలయంలో మాస శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటకలోని మాల్ రాజా ఆశ్రమ పీఠాధిపతి మల్లికార్జున అప్పాజీ ముఖ్య అతిథిగా హాజరై భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేశారు.గ్రామస్తులు అప్పాజీని పూలు చల్లుతూ, భజా భజంత్రీలతో, రంగురంగుల పటాకులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడిన అప్పాజీ, భక్తితోనే మానవుడికి ముక్తి సిద్ధిస్తుందని పేర్కొన్నారు. చెడు మార్గాలను విడనాడి మంచి మార్గంలో నడవాలని, పరస్పరం కలిసిమెలిసి ఉండాలని, ఇతరులకు సాధ్యమైనంత సహాయం చేయాలని సూచించారు. మాస శివరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు శ్రద్ధగా నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేసిన అప్పాజీకి ఉత్సవ కమిటీ సభ్యులు పూలమాల, శాలువా, మెమెంటోతో ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోగిపేట ప్రాథమిక పాఠశాలలో తాగునీటి ఎద్దడి తీవ్రం

### చిన్నారులకు తాగునీరు-బాత్రూం అవసరాల కోసం కూడా ఇబ్బందులు






సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 19నవంబర్ సంగారెడ్డి జిల్లా: జోగిపేట పట్టణంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో తాగునీటి ఎద్దడి తీవ్రమై, చిన్నారులు రోజూ ఇబ్బందులు పడుతున్నట్లు పాఠశాల యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ పాఠశాలలో 152 మంది తెలుగు మీడియం, 32 మంది ఉర్దూ మీడియం, 15 మంది అంగన్వాడి పిల్లలు కలిపి సుమారు 200 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే ఈ విద్యార్థులందరికీ తగినంత నీటి సౌకర్యం అందడం లేదు.

ఉపాధ్యాయులు ఈ సందర్భంలో మాట్లాడుతూ,

“బాత్రూంకు వెళ్లడానికి కూడా నీరు లేదు. ప్రొద్దున ఐదు గంటలకు పడితేనే కొద్దిగా నీరు వస్తోంది. టైమింగ్ మిస్ అయితే ఆ రోజంతా బడిలో నీరు ఉండదు” అని చెప్పారు.

యాజమాన్యం మున్సిపల్ శాఖ చర్యలపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ,

“పాఠశాలకు సంబంధించిన నల్ల లైన్‌కు అనుబంధంగా ‘టీ కలెక్షన్’ని మరో ఇంటికి ఇచ్చారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్‌కు తెలిసినప్పటికీ ఇప్పటివరకు టీ తొలగించలేదు” అని ఆరోపించింది.

పాఠశాల యాజమాన్యం హెచ్చరిస్తూ,

“ఇప్పుడే పరిస్థితి ఇంత ప్రమాదకరంగా ఉంటే, రాబోయే రోజుల్లో పిల్లలకు మరింత కష్టాలు తలెత్తే అవకాశం ఉంది. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి నీటి ఎద్దడిని తొలగించాలి” అని కోరింది.

జోగిపేట పాఠశాలలో నీటి సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా డిమాండ్ చేస్తున్నారు.

# అర్మీ ర్యాలీలో అగ్నివీర్ గాఎంపికైన శివకుమార్





సందేశం టైమ్స్:-పుల్కల్ మండలం ప్రతినిధి నవంబర్ 19సంగారెడ్డి జిల్లా

హనుమకొండలో జరిగిన ఆర్మీ ర్యాలీలో సింగూర్ సాంఘిక సంక్షేమ పాఠశాలలో ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న శివకుమార్ అనే విద్యార్థి అగ్ని వీర్ గా ఎంపికయ్యాడు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఆర్మీకి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ ఆగమయ్య, క్రీడల్లో తీర్చిదిద్దిన %ూణ% కృష్ణ, ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేసి విద్యార్థిని అభినందించారు.

69వ SGF రాష్ట్రస్థాయిలో....

సత్తా చాటిన సింగూర్ గురుకులం

11వ జోనల్ స్పోర్ట్స్ మీట్లోనూ

ఓవరాల్ ఛాంపియన్ సింగూరే.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో సింగూరు గురుకులం విద్యార్థులు సత్తా చాటారు. యాదాద్రి భువనగిరిలో జరిగిన వాలీబాల్ అండర్ 19 విభాగంలో అజయ్ కుమార్, ప్రణయ్ లు తమ ప్రతిభను కనబర్చగా జింఖానా గ్రౌండ్లో జరిగిన అండర్ 14 అథ్లెటిక్స్ లో నితీష్, హనుమకొండలో అండర్ 17 అథ్లెటిక్స్ లో రిషి అరుణ్ వర్ధన్ తమ సత్తాను చూపించారు. అదే విధంగా రాష్ట్ర స్థాయి లో అండర్ 17 విభాగం అసోసియేషన్ క్రీడల్లోనూ మల్లేశం, రామ్ చరణ్ తమదైనా నైపుణ్యాన్ని కనబర్చారు. అదేవిధంగా సికింద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో సుమిత్, ధనుష్, నితీష్, మాణిక్యం పాల్గొన్నారు. కాగా పఠాన్ చెరువులో జరిగిన రాష్ట్ర స్థాయి ఖో ఖో జూనియర్ విభాగంలో శ్యామ్, యాదుల్, అరుణ్, ప్రశాంత్ లు తమ తమ క్రీడా ప్రతిభను చాటారు.

11వ జోనల్ స్పోర్ట్స్ మీట్లోనూ

ఓవరాల్ ఛాంపియన్ సింగూరే.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల హత్నూర అంబేద్కర్ క్యాంపస్లో జరిగిన 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్లో అండర్ 19, అండర్ 17, అండర్ 14 విభాగాల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను కూడా సింగూరు విద్యార్థులే కైవసం చేసుకున్నారు.

### మరమ్మత్తుల కోసం ఖాళీ కాబోతున్న

# సింగూరు ప్రాజెక్ట్ .....?

## వచ్చే నెలలో ప్రారంభం కానున్నా పనులు

## ప్రజల దాహార్తి తీర్చేదెల. . ప్రత్యామ్నాయ మార్గం ఏంది





సందేశం టైమ్స్ :- పుల్కల్ మండలం ప్రతినిధి నవంబర్ 19సంగారెడ్డి జిల్లా : ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతి పెద్ద ప్రాజెక్టు అయిన సింగూర్ ప్రాజెక్ట్ హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాలకు తాగునీటి సరఫరాతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలకు సాగు, తాగునీటిని సరఫరా చేసే కీలకమైన సిం గూరు జలాశయాన్ని పూర్తిగా ఖాళీ చేసి, మరమ్మతులు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ జలాశయానికి మరమ్మతులు నిర్వహించకపోతే ఏ క్షణం లోనైనా జలాశయం తెగిపోయి దిగువ ప్రాంతాల్లో భారీ ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశముందని ఇటీవల డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ (డీఎస్ఆర్పి) తీవ్రంగా హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వం మరమ్మతులకు ఉపక్రమించింది. డీఎస్ఆర్పి గత మార్చి 23న సింగూరు జలాశయాన్ని సం దర్శించి, దాని నిర్వహణలో లోపాల పట్ల తీవ్ర విస్మయాన్ని వ్యక్తం చేసింది. జలాశయాన్ని పూర్తిగా (క్రెస్ట్ లెవల్కి) ఖాళీ చేసే పనుల పర్యవేక్షణకు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) నేతృత్వంలో ఏడుగురు అధికారులతో సాంకేతిక కమిటీని ఏర్పాటు చేస్తూ గత శనివారం మెమో జారీ చేశారు. జలాశయాన్ని ఖాళీ చేస్తే హైదరాబాద్ నగరంతో పాటు ఇతర ప్రాంతాలకు తాగునీటి సరఫరాపై ఏర్పడే ప్రభావం, ప్రత్యామ్నాయ వనరులపైఅధ్యయనం జరిపి వారంలోగా ప్రభుత్వానికి ఈ కమిటీ నివేదిక సమర్పించనుంది. కమిటీ నివేదిక అందిన తర్వాత జలాశయాన్ని ఖాళీ చేసేందుకు ప్రభుత్వం అనుమతిస్తుంది. జలాశయాన్ని ఖాళీ చేస్తే దాని కింద ఉన్న 40 వేల ఎకరాల ఆయకట్టుకు వచ్చే యాసంగిలో క్రాప్ హాలీడే ప్రకటిం చనున్నారు. డిసెంబర్లో పనులు ప్రారంభించి, 2026 జూలై నాటికి పూర్తి చేసేందుకు నీటిపారుదల శాఖ ప్రణాళిక రూపొందించింది. పనులు పూర్తికాకుంటే ఆ తర్వాతి వానా కాలం సీజన్ లో సైతం పంటలకు క్రాప్ హాలీడే ప్రకటించాల్సి ఉంటుందని ప్రభుత్వానికి ఇరిగేషన్ శాఖ నివేదించింది. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూరు గ్రామంలో 29.91 టీఎంసీల సామర్థ్యంతో 1976 లో నిర్మాణాన్ని ప్రారంభించగా 1980 వ సంవత్సరంలో పూర్తి అయ్యింది. సింగూరు జలాశయం తీవ్ర ముప్పు ఎదుర్కొంటోందని డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ చేసిన హెచ్చరికలను విస్మరిస్తే తీవ్ర విపత్తు చోటుచేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వానికి నీటిపారుదల శాఖ నివేదించింది. ప్రభుత్వం సకాలంలో అనుమ తిస్తే డిసెంబర్ లో పనులు ప్రారంభించి వచ్చే ఏడాది జూలై లో పూర్తి చేస్తామని తెలియజేసింది. అవసరమైతే ఇంకో సీజ న్ పనులు చేసుకుంటామని తెలిపింది. జలాశయం దీర్ఘ కాలిక భద్రతకు మరమ్మతులు నిర్వహిం చకతప్పదని స్పష్టం చేసింది. ‘సింగూరు జలాశయానికి ఎగువ మట్టి కట్టల (అప్ స్ట్రీమ్ ఎర్త్ డ్యామ్)కు రక్షణగా రాళ్లతో ఏర్పాటు చేసిన రివి టీ మెంట్ తో పాటు మట్టి కట్టలు తీవ్రంగా ధ్వంసమ య్యా యి. చాలా చోట్లలో అప్స్ట్రీమ్ స్లోపికి రక్షణగా ఉండే రివిట్మెంట్ దెబ్బతిన్నది. ఒరిజినల్ డిజైన్ల ప్రకారం జలాశయంలో నిల్వలు 517.8 మీటర్లకి మించకుండా నిర్వ హించాలి. కానీ దీనికి విరుద్ధంగా మిషన్ భగీరథ అవసరాల కోసం 520.5 మీటర్లకు తగ్గకుండా నిల్వలను నిర్వహిం చాలని 2017 అక్టోబర్ 30న రాష్ట్ర ప్రభుత్వం జీవో 885 జారీ చేసింది. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్లుగా సామర్థ్యానికి మించి నిరంతరంగా 522 మీటర్ల మేర నిల్వలను కొనసాగిస్తుం డటంతో జలాశయం తీవ్రంగా దెబ్బతిన్నది. అప్ స్ట్రీమ్ రివి టె మెంట్ కు మరమ్మతులు నిర్వహించి, పూర్వస్థితికి పునరు ద్ధరించకపోవడంతో జలాశయం కట్టలు తీవ్ర ప్రమాదంలో పడ్డాయి. అత్యవసరంగా రివిట్మెంట్కి మరమ్మతులు నిర్వ హించి, పునరుద్ధరించకపోతే ఏక్షణంలోనైనా మట్టి కట్టలకు గండిపడి లోతట్టు ప్రాంతాలను ముంచేసే ప్రమాదం ఉంది. దీంతో తీవ్ర ప్రాణనష్టం, ఆస్తి నష్టంతో పాటు జలాశయానికి తీరని నష్టం జరగనుంది. సింగూరు జలాశయానికి దిగువన ఉన్న మంజీర, నిజాంసాగర్ జలాశయాలతో పాటు పెద్ద సంఖ్యలో ఉన్న చెక్ డ్యామ్లు తెగిపోయి నష్టం తీవ్రత మరింత పెరుగుతుంది’అని డీఎస్ఆర్పీ తన నివేదికలో పొం దుపరిచిన అంశాలను నీటిపారుదల శాఖ సర్కారు దృష్టికి తీసుకెళ్లి జలాశయాన్ని ఖాళీ చేసేందుకు అనుమతి కోరింది.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు.

## మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు.







సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 19నవంబర్ సంగారెడ్డి జిల్లా: ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశంలో గరీబ్ హటావో అనే నిదానంతో బడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన ఘనత ఇందిరామ్మకే దక్కుతుందని మెదక్ పార్లమెంట్ సభ్యురాలుగా గెలిచి ప్రధాని అయిందని మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది ఇందిరాగాంధీ అని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. ఓడిఎఫ్, బీడీఎల్ వంటి కర్మ గారాలు ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు వేళా ఉద్యోగాలు కల్పించారు అని ఆయన అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి సిలింగ్ ద్వారా పెద్ద భూస్వాముల నుండి తీసుకొని భూమిలేని నిరుపేద రైతులకు భూములు ఇచ్చి రైతుల గరీబోళ్ల పక్షాపాతిగా ఇందిరా గాంధీ నిర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జి మల్లయ్య, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, లక్ష్మణ్, శరత్ బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ యాదయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, కాంగ్రెస్ నాయకులు డాకూరి శ్రీనివాస్, కోషికే రాజశేఖర్, బేగరి అనిల్, ఆకుల నందు, పోచయ్య, జిశాన్, చోటు ఖాన్, అడ్డు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

(Sandesham Times) TG TEL/25/A0348“Title: Sandesham Times“Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206“Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,“3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206“ Phone: 9052045435.“Printed at: Sunday Printing Press,“3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006